# స్మృతి చిహ్నం

## సింగరాజు లింగమూర్తి

జీవితంలో అనుకోని సంఘటనలు ఎన్నో జరుగుతూంటాయి. కొన్ని ఆనందదాయకంగాను, కొన్ని సంతాపకరంగాను, మరికొన్ని ఆశ్చర్యకరంగాను ఉంటాయి. వీటిల్లో ఏదో ఒకటి జీవితంలో చవిచూడడం సంభవిస్తుంది. ఆయా సంఘటనలు అప్పుడప్పుడు కండ్లకు కట్టినట్టు అవుపిస్తూ ఉంటాయి

"మాటఒకటి ఉండాలి మహ్రాజ్... డబ్బుదేముంది - ఇవాళ్ళ వస్తుంది రేపు పోతుంది" అప్పుడప్పుడూ ఇప్పటికీ రామం చెవుల్లో ఆ మాటలు ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. ఆ మాటలు స్ఫురణకు వచ్చినప్పుడల్లా మనసు వికలమౌతూ ఉంటుంది. ఓ క్షణం దిగాలుపడి కూర్చుంటాడు అశాంతితో ఒక్క నిట్టూర్పు విడుస్తుంటాడు.

*　　*　　*

ఆరోజు రామం ఇంట్లో బియ్యం నిండుకున్నాయి చేతిలో డబ్బులేదు. నెలాఖరు రోజులవి. ఎంతలేదన్నా ఆరు రోజులు గడవాలి జీతం రావడానికి. "సాయంత్రం ఆఫీసునుంచి వచ్చేప్పుడు ఏ స్నేహితుడినైనా చేబదులు అడిగి తెస్తాలే" అని ఆఫీసుకు వచ్చేప్పుడు రాధతో చెప్పివచ్చాడు. ఎన్నడూ అడగనివాడు తోటి గుమాస్తాల్లో ఇద్దరు ముగ్గుర్ని అప్పడిగిచూశాడు. "నెలాఖరులో మనబోటి గుమాస్తాలదగ్గర అయిదు రూపాయలు ఎలాఉంటాయి బ్రదర్!" అని పెదిమి విరిచారు. 'ఎలాగా' అని ఆలోచనలో పడ్డాడు రామం. జీతం రాగానే వెచ్చాలతోపాటు నెలకు సరిపడే బియ్యం కూడా తెచ్చి ఇంట్లోపోశాడు. మధ్యలో బంధువు తాకిడీ ఎక్కువ అవడంవల్ల బియ్యం తగ్గిపోయాయి. ఏ ఆభరణమైనా అమ్మి జీతం వచ్చిందాకా గడుపుకుందామన్నా, రాధ మెడలోని మాంగళ్యం తప్ప మరే వస్తువూ లేదు. ఏమీ పాలుపోక అలాగే మథన పడుతూ ఇంటికి వచ్చాడు.

"పిల్లలకు అన్నాలవేళ అవుతున్నదండీ ....మరి కాఫీతాగి బజారుకు వెళ్ళివస్తారా?" అంది రాధ.

"డబ్బెక్కడా దొరకలేదు రాధా!" దిగులుగా అన్నాడు రామం.

"మరేలాగండీ...ప్రొద్దున ఖాళీ సీసాలు అమ్మితే ముప్పావులా వచ్చింది. అవి పెట్టి తెండి, ఎన్నొస్తే అన్ని. రే పెక్కడైనా చూద్దురుగాని" అందామె

రామం కాఫీతాగి సంచీ, డబ్బులూ తీసుకొని బయలుదేరాడు. మామూలుగా తాను బియ్యం తీసుకొనే చోటుకే వెళ్ళాడు. రామాన్ని చూడ్డంతోనే "ఆయియే సాబ్ ...అచ్ఛా చావల్ హై" అంటూ ఆహ్వానించాడు దుకాణందారు

ఇదే దుకాణంలో తను ఎన్నోసార్లు బియ్యం కొన్నాడు. కనీసం అయిదురూపాయలకు తక్కువగా ఎన్నడూ కొనలేదు. ఇప్పుడెలా కొనడం? అనుకున్నాడు. భార్య ఇచ్చిన పన్నెండణాలు పెట్టి అదే దుకాణంలో బియ్యం కొనడానికి అతని అభిమానం దెబ్బతినింది. ఇంత తక్కువగా తను బియ్యం కొంటే ఈ వర్తకుడు తన నేవిధంగా భావిస్తాడో? అని భిడియపడ్డాడు. వేరే దుకాణానికి పోయినా బాగుండేది అని కూడా అనుకున్నాడు రామం. కాని, అలవాటు ప్రకారం అక్కడకు తనకు తెలియకుండానే వచ్చాడు. సరే...ఒకళ్ళు అనుకునేదేమిటి అని సరిపుచ్చుకొని, ఆ వర్తకుని చేతిలో ఆ చిల్లర డబ్బులు పడేసి, ఎన్నొస్తే అన్నే ఇవ్వమన్నాడు. ఆ వర్తకుడు ఓసారి రామం మొహంలోకి చూశాడు. బిడియంతో రామం మొహం ప్రక్కకు తిప్పుకున్నాడు. రామం మొహంలో ఎటువంటి భావాలను గుర్తించగలిగాడో యేమో, "మీకీ ఎన్ని బియ్యం పట్టీహుంటే అన్నీ తీస్కోండి మహ్రాజ్ ...డబ్బుకీ ఏం ఫర్వాలేద్" వచ్చీరాని తెలుగులో అన్నాడా వర్తకుడు. అతని మాటలు రామాన్ని ఆశ్చర్యపరిచాయి. ఆ వర్తకుడు ఇలా అప్పిస్తాడని అతనెప్పుడూ ఆశించలేదు. అంతకుముందు ఒకసారి రెండుసార్లు తాను బియ్యం కొంటుంటే, ఎవరో వచ్చి అప్పు అడిగితే ఇవ్వను పొమ్మని ఖండితంగా చెప్పాడు. అటువంటివాడు తనకు అప్పెలా ఇసానంటున్నాడు? తనమీద నమ్మకం ఏమిటి? తను ఎక్కడుంటాడో, ఏంచేస్తాడో కూడా ఈ వర్తకుడికి తెలియదే అందులో ఇతనిది స్థావరమైన దుకాణం కాదు. బజారులో ఒక ఓరగాకూర్చుని బియ్యంమాత్రమే అమ్ము


కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహముచ్చలు, నెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితము:

సలహాకు జి. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము"

గోపాలపురం. తూర్పుగోదావరి



సకల దంత వ్యాధులకు

కోతిమార్కు నల్లపండ్లపొడి



ప్రతిచోట దొరకును.

నోగి అండ్ కో., బొంబాయి-4

మద్రాసు బ్రాంచి:

87, చైనాబజార్ రోడ్, మద్రాసు-1


తియ్యని అమృతంలాంటి జలాలను అందిస్తున్నాయి వాటిని మనం నిష్కల్మషమైన మనస్సుతో వినియోగించుకొందాం జీవితం అంటే సంఘర్షణ కాదని;.. జీవితం అంటే 'పొట్టతిప్పలు' మాత్రమే కాదని; జీవితం దుఃఖభాజనం కావలసిన అవసరం లేదని; జీవితం అంటే ప్రతి ఒకరి సహకారంతో అందరూ ఆనందంగా జీవించటం అనీ; కష్టించి సాధించి, అనుభవించటమనీ; మరణం తథ్యమైనా, దాన్ని బలవంతంగా తెచ్చుకోటం కాదనీ, మనం మన భవిష్యత్ సంతతులవారికి చెబుదాం;" అన్నది: ఆనంద పారవశ్యంవల్ల ఆమె నయనాలు అశ్రుపూరితాలైనాయి

నాటి నానాదేశసమితి ప్రతినిధులుగా మిగిలిన మా ఆరుగురి కళ్ళూ చెమ్మగిల్లాయి

★

# ★ స్మృతి చిహ్నం ★

తాడు. పోనీ తనేమైనా చాలాకాలంనుంచి ఇతనిదగ్గరే బియ్యం కొంటున్నాడా అంటే అదీలేదు - ఎటొచ్చీ నాలుగైదు తడవుల నుంచితప్ప" అనే ఆలోచల్లో పడ్డాడు రామం.

"చెప్పండీ మహ్రాజ్ ఎన్నిరూపాయలవి ఇమ్మంటారు?" అన్న వర్తకుడి మాటలతో రామం తేరుకొని, "కానీ, ఇప్పట్లో డబ్బురాదు జీతం వచ్చిందాకా" అన్నాడు.

"ఫర్వాలేదు - మాట ఒకటీ హుండాలి మహ్రాజ్! డబ్బుదేముంది ఇవాళ్ళొస్తుంది - రేపు పోతుంది. పదిరూపాయలవి తీస్కోండి, మీకు జీతం వచ్చిందాకా సరిపోతాయి" అన్నాడావర్తకుడు.

ఇంత ఆకస్మికంగా ఆ వర్తకుడికి తనమీద నమ్మకంకలగడాన్ని గూర్చి విస్మయం పొందాడు రామం. "ఆపదసమయాలలో భగవంతుడు ఏదో రూపంలో తన బిడ్డల్ని కాపాడుతాడు కాబోలు. ఆ భగవంతుడే ఆ వర్తకుని హృదయంలో జొరబడి, అలా అనిపించి సహాయంచేయడానికి ప్రేరేపించి వుంటాడు లేకపోతే ఒక ఊరూ పేరూ తెలియనివాడికి అప్పివ్వడానికి ఎలా పూనుకుంటాడు?" అనే భావపరంపరలు రామంలో కలిగాయి. మనస్సులోనే ఆ వర్తకునికి కృతజ్ఞతలు చెప్పుకొని, బియ్యం సంచీలోకి కొలిపించుకొని, ఆవర్తకుడు తిరిగి ఇచ్చిన పన్నెండణాలతో కూరలు కొని ఇంటిమొహం పట్టాడు. సంచీలోని బియ్యాన్ని చూసి ఆశ్చర్యపడిన భార్యకు సంగతంతా చెప్పాడు.

"తురకవాడైనా ఎవరో పాపం! చాలా మంచివాడిలాగున్నాడు" అందిరాధ.

"ఏకులమైతేనేం రాధా...గుణం ప్రధానంగాని. నేను అడక్కుండానే ఇచ్చాడు. బియ్యం ఇచ్చాక, నాపేరూ, అడ్రస్సూ అడిగి రాసుకుంటాడేమో అనుకున్నాను. అసలామాటే ఎత్తలేదతను. నేనే చెప్పబోతే, ఎందుకవన్నీ - మాట ఒకటుంటే చాలు అన్నాడు." అని రామం భార్యతో చెప్పాడు. ఆపూట ఆ దంపతులిద్దరూ ఆ వర్తకుని మంచితనాన్నే చెప్పుకుంటూ భోజనం చేశారు.

* * *

మొదటితేదీ వచ్చింది. అందరి గుమాస్తాల లాగే రామంకూడా లక్ష్మీకటాక్ష వీక్షణం కోసం ఉత్సాహంతో ఆఫీసుకు వెళ్లాడు. ఆఫీసులో పనిచేస్తూనే వున్నా, అందరూ జీతాలకోసం గంటలు లెక్కలు పెడుతూ ఎదురుచూస్తూన్నారు. మధ్యమధ్య బంట్రోతులను అకౌంట్సు సెక్షనుకు పంపి విషయసేకరణ చేస్తున్నారు. మూడు గంటలైనా సుముఖమైన జవాబు రాకపోవడంతో ఒకొక్కరు నీరసపడసాగారు. "ఇవ్వాళ్ల జీతంరాకపోతే ఇంట్లో కుండలు డింకీలు కొట్టాల్సిందే!" అని ఒకళ్లు, "సాయంత్రంలోగా అద్దె ఇవ్వకపోతే ఇంటి యజమాని నిలువనీయడు" అని ఇంకొహడు. "ఏం చేయాలో తోచడంలేదు బ్రదర్...నాలుగు రోజులనుంచి వాయిదా వేస్తున్నాను - మా ఆవిడకు ఇంజక్షన్లు కొంటానికి. ఇవ్వాళ్ల కూడా తీసుకెళ్లకపోతే, డాక్టరు ముక్క చీవాట్లు పెడతాడు. పైగా తాను ఇహ మందు ఇవ్వనంటాడు" అని మరొకడు. రామం చేస్తున్న పనిఆపి వేసి కూర్చున్నాడు. "అందరి బ్రతుకులూ ఒకలాగా నేడున్నాయి" అనుకున్నాడు. ఇంతలో ఒక బంట్రోతు వచ్చాడు మందస్మిత వదనారవిందంతో. వాణ్ణిచూసేప్పటికి అందరి మొహాల్లో మళ్ళీ ఉత్సాహం ఉరకలు పెట్టింది. "బ్యాంకునుంచి డబ్బు వచ్చేసిందిసార్!" అన్నాడు బంట్రోతు. "నెలపొడుగునా బండచాకిరీ చేసి, ఇప్పుడు కూటికీ బట్టకీ చాలని జీతాలు తీసుకోడానికి, ఏదో ఉచితార్థంగా డబ్బు దొరకుతున్నట్టు ఆనందిస్తారేం అంతా" అనుకున్నాడు రామం. కాని ఆభావం ఎక్కువసేపు నిలవలా అతనిలో. ఇవ్వాళ్ళ జీతం రాకపోతే ఎంతమంది ఎన్నివిధాలుగా కష్టపడతారో, ఆత్మవంచన చేసుకుంటారో అతనికి పూర్తిగా తెలియడంవల్ల, ఆ వచ్చే జీతాలు ఉచితార్థంగా లభిస్తున్నట్లు ఉత్సాహపడడం సహజమే అనుకున్నాడు. ఒక పదినిముషాలు గడిచింది. మళ్ళీ అదే బంట్రోతు మొహం ముడుచుకొని, కాళ్లీడ్చుకుంటూ వచ్చేసరికి, అంతా ఒకేసారి "ఏమిటి అలా వున్నావేం?" అని ప్రశ్నలు కురిపించారు. "జీతాలు ఇవ్వడానికి ఇప్పుడు టైం చాలదంటసార్... రేపు ఇమ్మని చెప్పి తిజోరీకి తాళం పెట్టి రిజిస్ట్రారు గారు వెళ్ళిపోయారు సార్" అన్నాడు బంట్రోతు. దానితో గుమాస్తాల అందరి మొహాలు వెలాతెలాపోయాయి. ఒక్కడి మొహంలోనూ కళాకాంతీలేదు. ఆఫీసు వదలడానికి ఇంకొహ అర్థగంట టైంవుంది. ఎవ్వరికీ పనిచేయ బుద్ధిపుట్టలా. అందరూ రిజిస్ట్రారుని విమర్శించసాగారు. "దేముడు వరమిచ్చినా పూజారి వరమివ్వడంటే ఇదే కాబోలు" అనుకున్నాడు రామం. మిగతా వాళ్లు రిజిస్ట్రారుని వ్యంగ్యంగా శపించడం మొదలుపెట్టారు. రామం మాత్రం కుర్చీలో జార్లబడి కూర్చున్నాడు. అతనికి తోటి గుమాస్తాల మాటలేం వినరావడంలేదు. "మాట ఒకటీ హుండాలి మహ్రాజ్!" అని ఆనాడు వర్తకుడన్నమాటలే చెవుల్లో గింగురుమంటున్నాయి సరిగ్గా అదేరోజుకు రామం ఇంట్లో బియ్యంకూడా అయిపోయాయి. "ఆ బియ్యం ఇచ్చిన వర్తకుడు తనను మోసకారిగా భావిస్తాడేమో? - ఎట్లాగైనా మాట నిలబెట్టుకోవాలి. కాని ఎట్లా?-తన ఇంటిప్రక్కవాళ్లని అడుగుదామన్నా వాళ్ళకి అయిదవ తారీఖునగాని

రాజామలక తైలము

అతిజాగ్రత్తతో తయారైన యీ అభ్యంగన తైలం, మృదువైన ద్రవ్యములద్వారా పరిమళవంతముచేయబడినది. ఇది మెదడుకు చలువచేయుటేకాకుండా, చర్మమునకు మృదుత్వము యిచ్చును. చర్మముమంటలు, తలలోచుండు యితర చర్మవ్యాధులు, పోగొట్టును జ్ఞాపకశక్తి వృద్ధిచేయును. శరీరంలోని వేడి తగ్గించును, విద్యార్థులకు, ఆలోచనాపరులకు చాలా మంచిది. ఇతరులు స్నానానికి, తలకు వాడవచ్చును.

ఆయుర్వేదాచార్య ఎం. మాధవ మేనన్, AMAC's

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107-108, బ్రాడ్వే
మదరాసు-1

ఫోన్: 4116

సలహాలనిచ్చు వైద్యులు: Dr. ఎస్. కుంజున్ని మేనన్ L. I. M

జీతాలురావు - ఏమిటి చేయడం? పోనీ ఆ వర్తకుడి దగ్గిరికేవెళ్లి జీతం దొరకలేదని చెప్తే?" అని ఆలోచించాడు. చివరికి అదే ఉత్తమంగా తోచింది. ఆఫీసు వదిలిపెట్టగానే రామం ఇంటికి వెళ్లకుండా తిన్నగా ఆ వర్తకుడి దగ్గరకువెళ్లి ఎంతో వినయంగా చెప్పాడు. "అచ్ఛా సాబ్.. ఇంట్లో బియ్యం ఉన్నాయో లేవో తీసుకుపోండి" అన్నాడా వర్తకుడు. ఆ మాటలకి రామం మరింత సంభ్రమాశ్చర్యాలు చెందాడు. "జీతం రాలేదంటే నమ్మడేమో అనుకున్నాడు తను. పైగా ఇంకా బియ్యం ఇస్తానంటున్నాడు. ఇదెక్కడి నమ్మకమబ్బా" అనుకున్నాడు రామం. "సరే... మళ్ళీవచ్చి తీసుకువెడతా - సంచీ తేలేదు" అన్నాడు రామం.

"మళ్ళా ఇంతదూరం రావడం ఎందుకు? నా సంచిలో ఇస్తా - రేపు వచ్చేప్పుడు తెద్దురుగాని" అంటూ ఆ వర్తకుడు మరో రెండురూపాయల బియ్యం సంచీలోపోసి రామం చేతికి ఇచ్చాడు.

* * *

మరునాడు రామానికి జీతం అందింది. ఆఫీసు వదలగానే ఇంటికివచ్చాడు. బట్టలు మార్చుకొని కాఫీతాగి ఏకంగా బజారుకు వెడదామనుకున్నాడు ఇంతలో గాలి దుమారం బయలుదేరింది. క్రమేణా వర్షం మొదలై పెద్దపెట్టున కురుస్తున్నది. గంటైనా వర్షం వెలవలేదు. చీకటిపడింది. "ఈ వానలో బజారుకు ఎట్లావెళ్ళడం.. గొడుగైనా లేదు - పోనీ వానలో తడిసైనా వెళ్ళి ఆ వర్తకుడికి డబ్బు ఇచ్చివద్దామన్నా, ఈ వానకు అతను దుకాణం ఎత్తివేసివుంటాడు - పోనీ రేపు ఉదయంవెళ్ళి ఇస్తే సరి" అనుకున్నాడు.

తెల్లవారింది రామం బజారుకు వెళ్లాడు. కూరలు తీసుకొని బియ్యం వర్తకుడి కోసం చూశాడు. కాని అతనింకా దుకాణమే పెట్టలేదు. చుట్టుప్రక్కల వుండే దుకాణాల వాళ్లను అడిగితే వచ్చే వేళ అయింది అన్నారు. రామం మరికొంతసేపు అటు ఇటు పచార్లు చేశాడు. ఆ వర్తకుడు ఇంకా రాలేదు. తనకు ఆఫీసువేళ అవుతున్నది. సాయంత్రం వచ్చి ఇద్దామనుకొని ఇంటి మొహం పట్టాడు.

సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికివచ్చి, బియ్యానికి బస్తా తీసుకొని బజారుకు బయలుదేరాడు రామం. "ఆ వర్తకుడు తనను గూర్చి ఏమనుకుంటూవుంటాడో? తను వెళ్లి డబ్బు ఇవ్వంగానే అతనికి తనమీద ఇంకా ఎక్కువ నమ్మకం కలుగుతుంది." అని ఆలోచిస్తూ రామం నడుస్తున్నాడు. ఎదురుగుండా ఒక శవాన్ని కొందరు తురకలు భుజాలు మార్చుకుంటూ వస్తున్నారు. "పాపం... ఎవరో?" అనుకున్నాడు రామం. "ఆ మరణించిన వ్యక్తి చరిత్ర ఎటువంటిదో?... ఎంత ఆగర్భశ్రీమంతుడైనా, ఎంతటి భోగలాలసుడైనా, ఎటువంటి ధార్మికుడైనా, ఎంతటి ద్రోహచింతకుడైనా, పాపిఅయినా చావు తప్పదుకదా? చావుకు గొప్ప, బీద తారతమ్యం లేదుకదా?...మానవుని జీవితంలో అదే అంత్యఘట్టం. తరువాత ఎంతో మమకారంతో పెంచిన దేహం మట్టిలో కలిసిపోవాల్సిందేకదా?" అనే యోచనలతో తాను మామూలుగా బియ్యంకొనే చోటుకి వచ్చాడు. ఆ స్థలం ఖాళీగా ఉండడంవల్ల ఆశ్చర్యపడ్డాడు ఆచుట్టుప్రక్కల మరెక్కడైనా దుకాణం పెట్టుకు కూర్చున్నాడేమోనని కలియచూశాడు. కాని ఎక్కడా కనిపించలా. మరో ప్రక్కగా బియ్యం రాసులు పోసి అమ్ముతున్న వర్తకునిదగ్గరికివెళ్ళి అడిగాడు రామం, తనకిచ్చే వర్తకుణ్ణిగురించి.

"అయ్యో... పాపం... చచ్చిపోయాడండీ ...ఇప్పుడే ఆడిశవం ఇటే పోయింది" అన్నాడావర్తకుడు.

ఆమాటలతో రామంనెత్తిన పిడుగుపడినట్లయింది. ఓక్షణం స్తబ్ధుడైపోయి ఆ శవం పోయినవైపు చూస్తూ నిలబడి పోయాడు. అప్రయత్నంగానే అతని కళ్ళల్లో నీళ్ళు నిండాయి. "మాటకొకటే ఉండాలి మహాత్మా


ఎప్పుడూ క్షణమైనా చింతలేదు




అతడు లాక్టోజన్ పాప కావడమే కారణం. తల్లిపాలవలె పుష్టికరమైనదేకాక తేలికగా లాక్టోజన్ అరుగుతుంది.

విశ్వసించండి

LACTOGEN

తల్లిపాలు ఇవ్వలేనపుడు

ఉచిత లాక్టోజన్ ఫోల్డర్ కు ఈ కూపన్ పూర్తిచేసి పంపండి. నెస్లేస్ ప్రాడక్ట్స్ (ఇండియా) లి., పోస్టు బాక్సు 396, కలకత్తా

8

పేరు ______

చిరునామా ______

______



20 రూపాయలకే ఒక మంచి రేడియో

5 వాల్వులు! 3 బాండ్లు! ఏ. సి. కరెంటు రేడియో! లేక డ్రైబ్యాటరీ రేడియో! అన్ని ఫారెన్, ఇండియన్ స్టేషన్లు అందుకొనేది! వుడెన్ కాబినెట్! స్పీకరు, పికప్ వాడవచ్చును. వివరములకు ఈరోజునే వ్రాయండి

ఆంధ్రదేశమునకు బుష్ అండ్ మెరిల్ రేడియోల డిస్ట్రిబ్యూటర్లు:

నారాయణ్ రేడియో స్టోర్సు

(గవర్నరుపేట కాఫీ హోటల్సు సెంటర్ మేడమీద)

గవర్నరుపేట : బెజవాడ-2

# ★ స్మృతి చిహ్నం ★

...డబ్బు ఇవ్వాళ్ల వస్తుంది, రేపు పోతుంది" అన్న ఆ వర్తకుని మాటలు అతని కర్ణ పుటాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. "మనిషి పోయినా మాట నిలచిపోతుందికదా" అనుకున్నాడు రామం. ఒళ్లు తూలిపోతున్నట్లు, కాళ్ళు తేలిపోతున్నట్లు అయింది రామానికి. నిలబడడం కష్టమనిపించింది. ఓక్షణం అరోడ్డుప్రక్కనే కూర్చుండిపోయాడు.

"తను మాట దక్కించుకో లేకపోయాడు. తనమీద ఎంత నమ్మకం వుంటే 12 రూపాయలు అప్పు పెట్టాడు తను ఆ వర్తకుడికి ఋణపడిపోయాడు. ఇక తను ఆ ఋణం తీర్చేదెట్లా? తనను మోసకారిగా - దగాకోరుగా చివరి ఘడియల్లో భావించిఉంటాడేమో?...పోనీ—అతని తాలూకు వాళ్ళు ఎవరైనా ఉన్నారేమో పాపం...తను తీర్చవలసిన బాకీ వాళ్లకిస్తే కష్టాల్లో ఉపకరిస్తుంది. తనకూ కొంత తృప్తిగా ఉంటుంది... పాపం...ఆ వర్తకుడు ఎంతమంచివాడు... తనకు ఎంతో నమ్మకంగా మంచి బియ్యం ఇచ్చేవాడు. ఇంటికి తీసుకువెళ్ళి కొలుచుకుంటే ఇంకో గుప్పెడు బియ్యం ఎక్కువే ఉండేవికాని తక్కువ ఎప్పుడూ ఉండేవి కావు. అంత మంచివాడికి అకస్మికంగా చావెలావచ్చిందో? ముసలీ ముతకా కాదు - రోగం రొష్ఠూ ఉన్నవాడూ కాదు. దృఢంగా వయస్సులో ఉన్నవాడు ఎలా పోయాడబ్బా?" అనేఆలోచనలు రామంలో చెలరేగాయి

"ఏంసార్.. బియ్యం కావాలా? - ఖాదర్ సాహెబ్ లాగానే నేను కూడా మంచి నమ్మకమైన బియ్యం ఇస్తా - ఒకసారి తీసుకొని చూడండి, మీకే తెలుస్తుంది" అన్నాడా వర్తకుడు.

"తనెంత కృతఘ్నుడు ... ఈ సాహుకారుచెప్పిందాకా తను ఆవర్తకుణ్ణి పేరైనా అడిగి తెలుసుకోలేదు" అని పశ్చాత్తాప పడ్డాడు రామం.

తనకు సాయబడిన ఖాదర్ సాహెబ్ ఆకస్మికమరణాన్ని గూర్చి ఆ వర్తకుణ్ణి వివరాలు అడక్కుండా ఉండలేకపోయాడు రామం.

* * *

"పాపం .... ఖాదర్ సాహెబుకు ఆత్మబంధువులు ఎవరూలేరు. చిన్నప్పుడే తల్లి దండ్రులుచచ్చిపోతే మేనమామ పెంచాడు. ఖాదరును నేను మొదటినుంచి ఎరుగుదును. చాలా మంచివాడు. ఆ జాతిలో తప్పిపుట్టాడనిపిస్తుంది. అల్లరి చిల్లరిపనులు చేసేవాడు కాదు. చిన్నప్పటినుంచీ ఒకరికి సహాయకారిగా, నమ్మకస్తుడిగా ఉండేవాడు. అతనికి బుద్ధి తెలిసినప్పటినుంచే మేనమామ అక్కడక్కడా పనుల్లో ఉంచాడు. చివరికి పెళ్లికూడా చేశాడు. ఖాదర్ సాహెబు ఇరుగుపొరుగువారికి ఆత్మీయుడుగా, గొప్ప సహాయకారిగా ఉండేవాడు. అతన్ని సహాయం అడగడం తడవుగా వ్యక్తి తారతమ్యం లేకుండా అదుకొనేవాడు. కాని అన్నిరోజులు ఒక్కమో స్తరుగా ఉండవుగా. ఖాదరుకు పెళ్ళయిన ఏడాదికే




కేశవర్ధని తో

కేశాలను వృద్ధి చేసుకోండి.

చుండును పోగొట్టండి.
ఇక తలలో
దురద ఏల?
వెంట్రుకలు
ఎందుకు రాలిపోవలె? పడితనంలో నెరియుట
మాన్పండి. నెరియుటం ఆలస్యం కానివ్వండి.

కేశవర్ధనితో కేశాలకు పునర్జీవంపోసి, అందం చేకూర్చండి.

షాంపూ వాడి కేశ శుభ్రత, సువాసన పొందండి.




కేశవర్ధని అ. 14; షాంపూ అ. 14, పోస్టేజి అదనం. అన్నిచోట్లా లభించును.

కేశవర్ధని ప్రాడక్ట్సు, కోయంబత్తూరు.

No 3.


## ఆపడలు

మునలయ్య: రామయ్యా! మీ కాఫీ హోటలు ఆపడలకు బాగా ప్రసిద్ధివహించింది. చిన్నవాడవు గనుక చెపుతున్నాను.

రామయ్య: బాబూ! రెండు ఆపడలు తెస్తాను పుచ్చుకోండి. (ఆపడలు తెచ్చి యిచ్చును)

మునలయ్య: మీ నాయన గారు సుబ్బయ్యగారుపోయి పది హేనురోజులైనదనుకుంటాను. ఆయన తయారుచేసిన ఆపడలే ఆపడలు! స్వర్గానికి వెళ్లేడు ఎడంగా ఉంటాయి.

రామయ్య: చిత్తం బాబూ! నేనుచిన్నవాడినిగనుక చక్కగా రుచిగా తయారుచేయగలనో లేనో అని మా నాయనగారు స్వయంగా తయారుచేసి ఇచ్చిన ఆపడలే యివి. పెద్దబాననిండా నిల్వచేసి పెరుగులో ఊరవేశి చనిపోయినాడు. మా నాయన గారు తయారుచేసిన ఆపడలే యివి. ఇంకో రెండు తీసికొనిరానా బాబూ!

## మిలిటరీ ఆర్డరు

యుద్ధరంగంలో హతులై క్షతగాత్రులైన సైనికులు చాలా మంది పడి ఉన్నారు. పటాలపు డాక్టరువచ్చి పడిఉన్న వాళ్లనాడీ పరీక్షచేసి ప్రాణంలేదని తనకు తోస్తే "హతుడు" అనే చీటిని ఆ మనిషికి కట్టి వెళ్ళిపోయినాడు. దెబ్బ తగిలి ప్రాణం ఉన్న వానికి "క్షతగాత్రుడు" అనేచీటి కట్టి వెళ్లిపోయినాడు. శవాలను తీసికొనిపోయి అంత్యక్రియలుచేయడానికి భటులు వచ్చి శవాలను లారిమీద వేస్తున్నారు.

భటుడు: ఈ సైనికుడు "హతుడు" - తీసి లారీలో వెయ్యండి.

సైనికుడు: అయ్యా! నా కింకా ప్రాణంఉంది బాబూ!

భటుడు: అదంతా నాకు తెలియదు నోరుముయ్! "హతుడు" అనే చీటి నీ మెడలో కట్టిఉందా లేదా? డాక్టరుకన్నా నీ వెక్కువ తెలివిగలవాడవా? ఇది మిలిటరీ ఉత్తరువని తెలుసునా లేదా? ఎదురుతిరిగితే తుపాకీ పేలుతుంది కబర్దార్!

భార్య కాలం చేసింది. భార్య మరణంతో ఖాదర్ క్రుంగిపోయాడు. ఆమెను గురించి మనస్సులో ఎంత ఖేదపడినా పైకి ఎంతో గంభీరంగా ఉండేవాడు. తరువాత మేనమామకూడా పోయాడు. ఇక ఖాదరును ఆదరించేవాళ్లు లేకపోయారు. పెంచిన మేనమామ, కట్టుకున్న భార్య పోవడంతో ఖాదరుకు జీవితంమీద విరక్తి కలిగింది. అతను అంత విచారంలో ఉన్నా ఎవరైనా సహాయం కోరితే విసుక్కోకుండా ఆదుకొనేవాడు. "తను ఎవరికోసం బ్రతకాలి" అన్న ప్రశ్న ఖాదరుకు అప్పుడప్పుడు కలుగుతుండేది. "తనకోసం బ్రతకాలి... తనను సహాయం అపేక్షించే వారికోసం బ్రతకాలి" అని సమాధాన పరుచుకొనేవాడు. ఖాళ్లదగ్గర - వీళ్ళదగ్గర ఊడిగం చేయడం దేనికని. స్వతంత్రంగా జీవించా లనుకున్నాడు. అంతో ఇంతో కూడబెట్టింది ఉంటే బియ్యం వ్యాపారం ప్రారంభించి, బాగానే సంపాదించేవాడు. తొందరలోనే ఒక మంచి దుకాణం పెడ్తానని అంటుండేవాడు. కాని అతనికి మళ్ళీ కష్టాలు దాపురించాయి. ఎటువంటి దుర్వ్యసనాలూ లేని ఖాదరుకు ఒక స్త్రీతో సంబంధం ఏర్పడింది. ఆమెను ఎంతో నమ్మాడు. తన సంపాదన అంతా ఆమెదగ్గరే దాచేవాడు. ఆమెను త్వరలోనే నిఖా కట్టుకొని, ఆ శుభముహూర్తంలోనే పెద్ద ఎత్తున వ్యాపారం ప్రారంభిస్తానని అంటుండేవాడు. ఈమెతో పరిచయం ఏర్పడ్డాక ఖాదరులో మళ్ళీ వెనుకటి ఉత్సాహం ద్విగుణీకృతమైంది. యథాశక్తి ఇరుగుపొరుగువారికి తోడ్పడుతుండేవాడు. కాని, వ్యాపారవిషయంలో మాత్రం ఖరాఖండిగా ఉండేవాడు. రాత్రి మామూలుగా ఆ స్త్రీ ఇంటికివెళ్ళి భోజనంచేసి తన గదికివెళ్ళి పడుకున్నాడుట. అంతే - తెల్లారేప్పటికి పక్కమీద ప్రాణంలేకుండా పడివున్నాట్ట ఖాదరు. ఆ స్త్రీయే విషంపెట్టి చంపిందని అనుకుంటున్నారు అంతా" అని ఆ వర్తకుడు ఖాదర్ జీవితం ఎట్లా వెళ్లబారిందీ క్లుప్తంగా చెప్పి ముగించాడు.

రాముం కళ్ళల్లో తిరిగి నీళ్లు నిండాయి. "పాపం...ఖాదరు ఎంత మంచివాడు. అటువంటివాడికి ఆ స్త్రీ ఎలా విషం పెట్టగలిగిందో! ఆమె ఒక రాక్షసి అయివుండాలి. డబ్బు మానవులను ఎంత నీచానికి పాల్పడ చేస్తుంది" అనుకున్నాడు రాముం. రాముం మనస్సు వికలమైపోయింది. బియ్యం కొన బుద్ధిపుట్టలా. ఉత్తసంచీయే పట్టుకొని ఇంటి మొహం పట్టాడు. అతను నడుస్తున్నాడే కాని మనస్సు సంక్షోభంగా ఉంది. అసంతృప్తి, అశాంతి అతణ్ణి కలచివేస్తున్నాయి. ఉండి ఉండి అతని కర్ణపుటాల్లో ఖాదరు అన్నమాటలే ప్రతిధ్వనిస్తున్నాయి. అతని మొహమే కళ్లల్లో మసులుతున్నది. "తను ఖాదరుకు ఋణపడిపోయాడు. తిండికి గింజలు లేకపోతే, సోదరునిలా, స్నేహితునిలా ఆదుకున్నాడు." ఏదో జ్ఞాపకంవచ్చి చేతిలోని బస్తావంక చూశాడు రామం. ఆ బస్తా మడతలో ఆనాడు ఖాదరు బియ్యం పోసి ఇచ్చిన చేతిసంచీ తొంగిచూసింది. ఏం ఆలోచన తట్టిందో యేమో, ఇంటికి వెళ్లేవాడల్లా వెనక్కు మళ్ళాడు రామం. ఒక దుకాణంలో 15 రూపాయల నోట్లు ఇచ్చి అంతకీ చిల్లర తీసుకొని మరో మార్గం వైపు నడిచాడు.

ఆరోజు మహమ్మదీయులకు పవిత్రమైన రంజాన్ పండుగదినం. రకరకాల షేరువాణీలతో, చుడీ పైజామాలతో అమితోత్సాహంతో నడుస్తున్నారు. రామం ఒక మసీదు ముందరగా నడుస్తున్నాడు. మసీదు కళకళలాడుతున్నది జనంతో. "ఖాదర్ ఎంత పుణ్యం చేసుకున్నాడో - పర్వదినం నాడు జీవితం ముగించాడు." అనుకున్నాడు రామం. మసీదుముందర ఎంతోమంది ముష్టివాళ్లు అంగవైకల్యాలు, వృద్ధులు లోపలికి వచ్చేపోయేవారిని యాచిస్తున్నారు. రామం మసీదుకు ఎదురుగా నిలబడి ఆ ముష్టివాళ్లందరినీ పిలిచాడు. బిలబిలమంటూ అతణ్ణి చుట్టివేశారంతా. రామం వాళ్ళందరికీ తాను మార్చుకొచ్చిన చిల్లరనంతా పంచిపెడుతున్నాడు, మనస్సులో ఖాదరును తలుస్తూ. రామం పంచిపెట్టడం అయిపోయింది. నిముషంలో ముష్టివాళ్లంతా అక్కడినుంచి వెళ్లిపోయారు. రామం మసీదు వంకచూస్తూ, "ఖాదరు ఆత్మకు శాంతి ప్రసాదించు భగవాన్" అని మనస్సులోనే నమస్కరించి ఏదో తృప్తితో ఇంటికి బయలుదేరాడు.

రామం చెప్పిన ఖాదరు కథనం అంతా విని రాధ 'పాపం...' అని ఒక్క నిట్టూర్పు విడిచింది. కళ్ళు చెమ్మగిలినాయి. ఇప్పటికీ రామానికి ఖాదరు మాటలు స్ఫురణకు వస్తుంటాయి. ఆ మాటలే ఒక గురూపదేశంగా భావించి జీవితం గడుపసాగాడు. ఆనాడు ఖాదరు బియ్యం పోసిఇచ్చినసంచీ ఇప్పటికీ రాముంఇంట్లో జ్ఞాపకచిహ్నంగా పదిలంగా ఉంచబడింది. ★

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.